ప్రశాంతంగా ముగిసిన పోలీస్ పరీక్ష

ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు కొరకు నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షకు అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎస్పీ జి.ఆర్ రాధిక తెలిపారు. ఆదివారం ప్రాథమిక పరీక్ష జరిగిన శ్రీకాకుళం పట్టణంలో, ఎచ్చెర్ల, పొందూరు పలు కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్ష సరళిని పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచనలు చేస్తూ పరీక్షలు సక్రమంగా నిర్వహించే విధంగా ఎస్పీ చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన 72 కేంద్రాల్లో 23,735 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా, ఇందులో పురుషులు 948, మహిళలు 432 మొత్తానికి 1380 మంది గైర్హాజరయ్యారు. మొత్తానికి పరీక్షలుకు హాజరైన అభ్యర్థుల సంఖ్య 22355. పకడ్బందీగా జిల్లాలో ప్రాథమిక పరీక్ష నిర్వహించినందుకు ఎస్పీ ప్రతి పోలీసు అధికారులకు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆలస్యంగా వచ్చిన అభ్యర్థికి నిరాకరణ...

కోటబొమ్మాళిలో : మండల కేంద్రంలో ఆదివారం 4 పరీక్ష కేంద్రాల్లో పోలీస్ ఉద్యోగ నీయామాకానికి సంబందించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని స్థానిక ఎస్ఐ షేక్‌ఖాదర్‌భాషా తెలిపారు. స్థానిక విక్టరి జూనియర్ కళాశాలలో 288 అభ్యర్థులు పరీక్ష వ్రాయాల్సి ఉండగా ఒకరు 10 నిమషాలు లేటుగా రావటంతో నిబంధనలు ప్రకారం అనుమతి నిరాకరించటం జరిగిందని ఆయన అన్నారు. మిగిలిన కేంద్రాలైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240, వంశధార జూనియర్ కళాశాలలో 240, వంశధార డిగ్రి కళాశాలలో 240 మంది అభ్యార్థులు పరీక్షలు వ్రాసారని అయన తెలిపారు. అభ్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని ఆయన తెలిపారు.

1/70 చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-మందస : 1/70 చట్టాన్ని రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రానికి చెందిన సూరెడ్డి రమణారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపిడవిన్‌పై దాఖలు చేసిన సుప్రీంకోర్టులో ఇన్‌ప్లీడ్ కావాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.ధర్మారావు కోరారు. ఆదివారం మందస సిఐటియు కార్యాలయంలో బి.ఢిల్లీరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన 5వ షెడ్యూల్ హక్కులను రద్దు కోసం కేంద్ర ప్రభుత్వం స్థాయిలో కుట్ర జరుగుతుందని అన్నారు. నేడు 1/70 చట్టాన్ని కూడా అదే ప్రక్రియలో రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందని దీనిని ఖండించాలని, అలాగే జీవో నెం.3పై రివ్యూ చేయాలని, బోయి, వాల్మీకి, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనపై ప్రభుత్వం తిరస్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.బృందావనం, ఎస్.గురునాద్, వై.భాస్కరరావు, శివ, బవన్న, అర్జున్, శంకర్‌లు పాల్గొన్నారు.

కర్తలిపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-సోంపేట : మండలం కర్తలిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన వ్యత్యాసాలు వివరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలుసుకుని అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకంటూ నేరుగా ప్రజలతో కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సోంపేట మండల ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, సర్పంచ్ పి.గున్నయ్య, ఎంపిటిసి మంగి గణపతి, సిలగాన భాస్కరరావు, సనపల కిరణ్, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల వైస్ ఎంపీపీలు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, వైస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారుల సంతకాల సేకరణకు విశేష స్పందన

- పేదల పక్షపాతి సీపీఐ
- బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-గార : టిట్కో జగనన్న కాలనీల ఇళ్ల లబ్దిదారుల సంతకాలు సేకరణకు లబ్దిదారుల నుంచి విశేష స్పందన లభిస్తుంది. గత వారం రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఇళ్ల లబ్దిదారుల నుంచి స్పందన లభిస్తుంది. సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం గార మండలం, లింగాలవలస గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి లబ్దిదారుల సంతకాలను సేకరించారు. సీపీఐ శ్రేణులు గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో లబ్దిదారులు సీపీఐ శ్రేణులు వద్దకు చేరుకొని వారి బాధలను సీపీఐ శ్రేణులతో వ్యక్తపరుచుకున్నారు. ఈసందర్భంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతీ పేదవాడు కూడు, గూడు, గుడ్డ మాత్రమే కోరుకుంటారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా వ్యవహరించి బడుగు, బలహీన వర్గాలను తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని, ప్రజల కష్టాలను పోరాట రూపంలో తెలియజేయకుండా ఉండేందుకు చీకటి జీవో నెం.1 తీసుకువచ్చారని, బ్రిటీష్ పాలనలో కూడా లేదని, వైసీపీ ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గపు జీవోలను తెస్తుందంటే వారి అసమర్థ పాలనపై ప్రజలు తిరగబడకుండా ఉండేందుకేనని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో నిర్మించిన టిట్కో గృహాలను లబ్దిదారులకు ఇవ్వకుండా రాజకీయ లబ్ది కోసం లబ్దిదారులను మోసం చేస్తున్నారన్నారు. జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పించకుండా అంతంత మాత్రమే ఇచ్చిన డబ్బులతో ఇళ్లు నిర్మించాలంటే ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పించి ప్రతీ లబ్దిదారునికి సిమెంట్ ఇసుక ఉచితంగా ఇస్తూ, రూ.5లక్షలు లబ్దిదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. టిట్కో గృహాలు లబ్దిదారులకు అందించి ప్రతీ పేదవాడికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని, పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించేంత వరకు సీపీఐ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పట్వా ప్రభావతి, జిల్లా సమితి సభ్యులు చింతు ఎర్రయ్య, సీపీఐ నాయకులు నీలవేణి, రామకృష్ణ, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉమా కవికి ఉత్తరాంధ్ర ఉద్ధానం సాహితీ పురస్కారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : సాహితీ చైతన్య కిరణాలు అధ్యక్షులు, డా.భోగెల ఉమామహేశ్వరరావు,(ఉమాకవి)కి ఉత్తరాంధ్ర ఉద్ధానం సాహితీ పురస్కారం పొందారు. ఈ సందర్భంగా శాసనసభాపతి తమ్మినేని సీతారాం, పశువర్ధక శాఖా మంత్రి డా.సీదిరి అప్పలరాజు చేతులు మీదుగా పురస్కారం అందజేశారు. అదే విధంగా ఉత్తరాంధ్రా ప్రాచీన, వర్తమాన కవులు గురించి రచించిన" ఉత్తరాంధ్ర పిలుపు-ప్రపంచానికే మెలుకొలుపు "కవితా కావ్యం పలాస-కాశీబుగ్గలో జరుగుతున్న ఉద్ధానం సాహితీ సాంస్కృతిక వేదికలో ఉత్తరాంధ్ర తెలుగు మహాసభలు లో హైదరాబాద్ సినీ గేయరచయిత డా.అందెశ్రీ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కవితా కావ్యానికి బాలకదానిలయం ఉపాధ్యక్షులు పాలక దేవానంద్ పాట కు బాణీ కట్టి పాడారు. ఈ ఆవిష్కరణ లో కేంద్రసాహితీ అకాడమీ పురస్కార గ్రహీత అట్టాడ అప్పలనాయుడు, పిల్లా తిరుపతి రావు, తుర్ల పాటీ రాజేశ్వరి, తెప్పల కృష్ణ మూర్తి, లండ రుద్రమూర్తి, కుమార్ నాయక్, సిరికి స్వామి నాయుడు, పి.వి.దుర్గాప్రసాద్ తదితరులుపాల్గొన్నారు. ఈసందర్భంగా ఉమాకవికి, పి.వి.దుర్గాప్రసాద్, చాడ శ్రీనువాస్, పాలక దేవానంద్‌లను ఘనంగా సన్మానించారు.

తూతూ మంత్రంగా రోడ్డు కాలిబాట పనులు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి నుండి కోమనపెల్లి వెళ్లే రోడ్డు అంటేనే ద్విచక్ర వాహనదారులకు వణుకు పుడుతుంది. నిత్యం రద్దీగా వుండే రోడ్, రోడ్డుకు ఇరువైపులా వుండే కాలిబాటలు లేనందున రోడ్లుకు ఆనుకొని గాజుకంప, ఇతర చెట్లు ఉండటం వలన నడకదారి పూర్తీగా కప్పుడైంది. మరికొన్నిదగ్గర్ల వర్షాలవలన కాలిబాట రోడ్డు కోతకు గురైంది. శుక్రవారం రాత్రి సరుబుజ్జిలి గ్రామంలో ఒక వాహనం ఎదురు వస్తున్న వాహనానికి దారి ఇవ్వటానికి రోడ్డు నుంచి కిందకు దిగినప్పుడు, కాలిబాట పూర్తిగా కోతకు గురి అవటం వలన, ఫ్రెంట్ వీల్ మెయిన్ ఎక్సిల్ రోడ్డుకు గుద్దుకొని విరిగిపోయింది. దానితో రోడ్డుపై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని వాహనదారులు తెలిపారు. సుమారు 50 గంటలైనా అధికారులలో స్పందన లేదని వాపోయారు. ప్రతిసంవత్సరం రోడ్డుకు ఇరువైపులా తూతూ మంత్రంగా కాలిబాట పనులు జరుగుతాయని, అవి బిల్లులు చేసుకోవడానికి మాత్రమే పరిమితం అవుతున్నాయని అంటున్నారు. సుమారు మూడు సంవత్స రాల నుండి పూర్తిగా కాలిబాట నిర్వేర్యం అయ్యిందని అంటున్నారు. ఆర్ ఎండ్ బి అధికారులు హుటా హుటిన స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

'రేపటి ప్రయోజనం ఫౌండేషన్' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్, ఆర్.పి ఫౌండేషన్ సభ్యులు పేడాడ రామ్మోహనరావు ఆధ్వర్యంలో సరుబుజ్జిలి మండలానికి చేందిన "రేపటి ప్రయోజనం ఫౌండేషన్" వారు, ఆమదాలవలస నియోజకవర్గం ఐ.జె నాయుదు కోలనీకి చెందిన కాయల ఖాళీదాసుకి రూ.10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేయటం జరిగింది. గత కొద్ది కాలంగా ఈయన "గ్రైన్ట్ సెల్ కాన్సర్" అనే వ్యాధితో బాధపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులైన భార్గవ్, లంకలపల్లి సురేష్, రమేష్, పైడి మురళీ మోహన్, సతీష్, సురేష్, గణేష్, మణి, రాధాకృష్ణ, పాల్గొని ఈ విరాళం అంద చెయ్యటం జరిగింది.

నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, బియ్యం పంపిణీ

విశాలాంధ్ర-కవిటి : నర్తు రామారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, బియ్యం వంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు ఆదివారం కవిటి వై ఎస్ ఆర్ కార్యాలయం వద్ద చిన్న కరివాణిపాలెం, పెద్ద కరివాణిపాలెం గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు, బియ్యం నర్తు రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, మాజీ ఎంపీపీ పి ఎం తిలక్,వై ఎస్ రమణ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రెండేళ్ల జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-మందస : గ్రామీణ నీటి సరపరా ఔట్ సోర్సింగ్ కార్మికులకు 24 నెలలుగా జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారి జీతాలు చెల్లించాలని పలాస మాజీ ఎమ్మెల్యే శివాజీ, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు. రెండేళ్లుగా జీతాలు అందకపోవడంతో మంచినీటి సరఫరా ఔట్ సోర్సింగ్ కార్మికులు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెను వారు ఆదివారం సందర్శించి కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్మికులకు జీతాలు వచ్చే వరకు తాము మీ వెంట ఉంటామని, మా సహాయసహకారాలు అన్ని విధాలుగా అందిస్తామన్నారు. వారితోపాటు బావన దుర్యోదన, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య తమ్మినేని గంగారాం, రాజశేఖర్, తామాడ ధర్మారావులు ఉన్నారు.

క్యాన్సర్ బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పట్టణానికి చెందిన ఐజనాయుడు కాలనీవాసి కాళిదాసు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ దాతల సాయంకోసం ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆమదాలవలస నియోజకవర్గం జనసేన నాయకులు పేడడ రామ్మోహన్‌రావు రేపటి ప్రయోజనం ఫౌండేషన్ సరుబుజ్జిలి మండలం వారి సాయంతో ఐజె నాయుడు కోలనీ చెందిన కాయల ఖాళీదాసుకు పదివేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. ఈకార్యక్రమంలో జనసేన ప్రతినిధి పేడాడ రామ్మోహనరావు (ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జ్), భార్గవ్, లంకలపల్లి సురేష్, రమేష్, పైడి మురళీ మోహన్, సతీష్, సురేష్, గణేష్, మణి, రాధాకృష్ణ పాల్గొని ఈ విరాళం అందజేశారు.

పదవులు పొడిగింపుపై హర్షం

విశాలాంధ్ర-సోంపేట : రాష్ట్ర ప్రభుత్వం బిసి సామాజికవర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి చైర్మన్, డైరెక్టర్ పదవుల్లో నియమించడమే గాకుండా పదవీ కాలం ముగిసిన వెంటనే మరో రెండేళ్ల పదవీ కాలాన్ని పొడిగించడం పట్ల రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రి వర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫిబ్రవరి 20లోగా రెన్యువల్ చేసుకోవాలి

విశాలాంధ్ర-జలుమూరు : సొసైటీల ద్వారా వ్యవసాయ రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవాలని జలుమూరు మండలం చల్లవానిపేట, అల్లాడ సొసైటీ అధ్యక్షులు పి.రాజప్పలనాయుడు, పి.ముసలినాయుడు తెలిపారు. ఫిబ్రవరి 20లోగా రెన్యువల్ చేసుకోవాలని కోరారు. తీసుకున్న వ్యవసాయ రుణాలు సకాలంలో రెన్యువల్ చేసుకోకపోతే వడ్డీ రాయితీ వర్తించదన్నారు.

ప్రమాద బాధితునికి 'మాతృమూర్తి' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘం సభ్యులు బి.గొనపపుట్టుగ గ్రామానికీ చెందిన నిరుపేద ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. బి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన మల్లార్పు మోహనరావు పొట్టకూటి కోసం భువనేశ్వర్ లో పనిచేస్తూ ఉండేవాడు. తాను తిరిగి స్వగ్రామానికి ప్రయాణం చేసే సందర్భంలో దురదృష్ట వశాత్తూ రైలు ప్రమాదానికి గురయ్యారు.ప్రమాదంలో తన కాళ్ళను పోగొట్టుకున్నాడు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబము అని గ్రామ యువకుల ద్వారా విషయం తెలుసుకున్న కుసుంపురం మాతృమూర్తి యువజన సంఘం సభ్యులు 4,500 వేల రూపాయలు నగదు అలాగే అన్నపూర్ణ అమృతహస్తం పేరిట నెలకు సరిపడ నిత్యవసరవస్తువులను అందజేశారు. మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మోహనరావు కుటుంబానికి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో

సీనియర్లకు దక్కిన గుర్తింపు

విశాలాంధ్ర-జలుమూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన జలుమూరు మండలానికి జగనన్న సచివాల యాలు, కన్వీనర్లు, గృహసారధులు(జెసిఎస్) కన్వీనర్‌గా ధర్మాన జగన్‌కు అదేవిధంగా వైసీపీ నాయకులు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావుకు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌గా వ్యవసాయశాఖ జెడీ శ్రీధర్ నియమించినట్లు తెలిపారు. రైతుల సమస్యలపై అవగాహన కలిగి ఉన్న ఆదర్శరైతులను ఈ పదవులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసుకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ మండలి చైర్మన్ బుక్కా లక్ష్మణరావు మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామన్నారు. జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ మాట్లాడుతూ తమకు బాధ్యత అప్పగించిన మండలాల్లోని సచివాలయ గృహ సారధులతో కలిసి క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుంటూ పార్టీకి అనుంధానంగా పని చేస్తానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా మండలంలో సీనియర్ నాయకులును గుర్తిస్తుందని పలువురు నాయకులు అన్నారు.

జిల్లా బీజేపీ నాయకుల పదవులకు రాజీనామా

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఎస్‌వి ఆర్ కె జూనియర్ కళాశాల లో నియోజకవర్గం కన్వీనర్ హనుమంతు ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకాకుళం జిల్లా బిజెపి నాయకులు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడుగా నియామకం అయన బిర్లంగి ఉమామేశ్వరరావు వ్యతిరేకిస్తూ ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యేతర వ్యక్తి అయిన ఉమామహేశ్వరరావుకు జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టడం సబబు కాదని మాజీ అధ్యక్షుడి తప్పుడు సూచనల మేరకు ఏకపక్ష నిర్ణయాలు చేపట్టిన సోము వీర్రాజు వైఖరిని నిరసిస్తున్నామని తగిన మార్పులు చేపట్టకపోతే ఈ అంశాన్ని కేంద్ర పార్టీ అధ్యక్షుడు దగ్గర పంచాయితీ తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొర్ల కన్నయ్య, రెడ్డి నారాయణరావు అధ్యక్షతన పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నామని అన్నారు.

వైసీపీలో పదవుల అయోమయం !....

విశాలాంధ్ర-కొత్తూరు : పార్టీ గ్రామ కమిటీల అధ్యక్షులు, బూత్ లెవర్ కన్వీనర్‌లు, సచివాలయాల కన్వీనర్‌లు వీరిపై గ్రామ సచివలయాల మండల కన్వీనర్ పార్టీ పదవులు ఇలా పలు పదవులను పార్టీ సృష్టించడంతో ఈ పదువులు దక్కనివారిలో అసమ్మతి పెరుగుతుంది, తాజా కొత్తూరు మండలంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పదవిని జెడ్పిటిసి కామక భాగ్యవతి భర్త కామక త్రినాద్ రావుకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి కట్టబెట్టడం తో ఒక్కసారిగా మండల వైసీపీ పార్టీలో అసమ్మతి జ్వాలలు రాజుకున్నాయి, ఎవరికి చెప్పకుండా ,సంప్రదించకుండా మండల స్థాయి కీలక పదవిని కట్టి బెట్టితే ఎలా? అని మండల వైసీపీలో కొందరు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతిని నిలదీయాల్సిన అవసరం వుంది. ఏక పక్ష నిర్ణయాలు పార్టీని బలహీన పరుస్తాయని వారంటున్నారు. పాతపట్నం నియోజకవర్గం లో ముఖ్యంగా కొత్తూరు మండలం వైసీపీలో ఇప్పటికే అసమ్మతి సెగలు బగ్గుమంటున్నాయి, ఇలాంటి పరిస్థితుల్లో అది పార్టీ పదవైనా ,నామినేటెడ్ పదవైనా అందరి అభిప్రాయాలు ను పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవడం మంచిదని మండలంలోని పార్టీకి చెందిన ముఖ్య నెతోకారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

పేదల ఇళ్లు కోసం సీపీఐ పోరు సైరన్ మోగింది

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఆదివారం స్థానిక మహారాజా మార్కెట్ ఆవరణలో సిపిఐ మండల పార్టీ అధ్యక్షులు రాంబిల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో లక్షలాదిమంది పేద ప్రజల కోసం ఇల్లు నిర్మించాలని,టీడో ఇళ్లను లబ్ధిదారులకు స్వాధీన పరచాలని కోరుతూ పోరు సైరన్ మోగించింది. బాధితుల పక్షాన పోరాడి తీరుతాం- సాధించి తీరుతామంటూ కార్యకర్తలు బిగ్గరగా నినాదాలు చేశారు. పొందూరు సంత మార్కెట్ కు పలు మండలాల నుండి వచ్చిన ప్రజలను ఆకర్షించే రీతిలో సర్కారు తీరిపై ధ్వజమెత్తారు. సర్కారు ఇంటి నిర్మాణానికి ఇస్తున్న 1,80,000తో ప్రజలు అప్పుచేసి కట్టాలే తప్ప నిర్మాణం జరగదు అంటూ ప్రజలకు వివరంగా అర్థమయ్యే రీతులో ప్రచారం చేశారు. కాలని నిర్మాణ లబ్ధిదారులందరికి ఐదు లక్షల పెంచాలని డిమాండ్ చేస్తూ ప్రచారం చేశారు.జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టిట్కో ఇల్లు లబ్ధిదారులకు తక్షణం స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. పెరిగే ధరలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షలు పెంచకపోతే ఎట్లా కట్టే దంటు వాపోయారు. ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు, స్టీలు, ఇటుకలు, ఇసుక,కంకర,కిటికీలు, తలుపులు ధరలు పెరగడం కారణంగా సర్కారు తక్షణమే లబ్ధిదారులకు మంజూరు చేసే పైకాన్ని కూడా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహారాజా మార్కెట్ ఆవరణలో పోరు బాట పోస్టర్లు ఆవిష్కరించారు. జగన్ ఆర్భాట ప్రకటనలను ఆచరణలో ఉంచి పేద ప్రజలకు న్యాయం చేయకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రమణ,బోను సత్యనారాయణ,రాము, వెంకటరమణ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

అమరావతిని రాజధానిగా కొనసాగించాలి

అమరావతి రైతు జేఏసీ నాయకులు తిరుపతిరావు, శివారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: రాజదాని కోసం అమరావతి ప్రాంతం రైతులు చేసిన త్యాగాలను ఈ ప్రభుత్వం విస్మరించింది, ఆ ప్రాంత వాసులకు తీవ్ర అన్యాయం చేస్తుందని, గతంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం అమరావతినే రాజదానిగా కొనసాగించాలని అమరావతి ప్రాంత రైతు జేఏసీ అధ్యక్షులు, ప్రధాకార్యదర్శిలు తిరుపతిరావు, శివారెడ్డిలు డిమాండ్ చేశారు. అమరావతి రైతులు చేపట్టిన అమరావతి నుంచి అరసవల్లికి చేపట్టిన పాద యాత్ర మధ్యలో నిలుపుదల చేయటంతో తిరుపతిరావు వ్యక్తిగతంగా ఆ పాదయాత్రను కొనసాగించి ఆదివారం శ్రీకాకుళం చేరుకున్నారు. వారికి శ్రీకాకుళం టీడీపీ శ్రేణులు ఏడు రోడ్ల కూడలి వద్ద ఘనంగా స్వాగతం పలికి అక్కడ నుంచి వారితో ర్యాలీగా అరసవల్లి దేవస్థానంకు చేరుకుని సూర్యనారాయణుడుని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది వారికి కండువాలు కప్పి స్వామి వారి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు, శివారెడ్డిలు మాట్లాడుతూ ఆనాడు రాష్ట్రం విడిపోయిన తరువాత రాష్ట్రంలో రాజధాని నిర్మాణం కోసం అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆ ప్రాంత రైతులను ఒప్పించి భూములు తీసుకుని అభివృద్ధి చేసింది అని, రాష్ట్ర ప్రయోజనాల కోసం రైతులు వారి భూములను త్యాగం చేస్తే కొత్తగా వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతి ప్రాంతం అభివృద్ధి చెయ్యకుండా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. రాజధానిగా ఒకే ప్రాంతం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని, రాజధానిని ఒకటే చేసి మిగిలిన అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెయ్యాలి తప్ప, ప్రభుత్వాలు మారుతున్న ప్రతీసారి రాజదానిలు మార్చుకుంటూ పోతే అభివృద్ధి చెందదని, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అమరావతి ప్రాంతం రైతులు చేసిన త్యాగాలను గుర్తించి అమరావతిని రాజదానిగా కొనసాగించాలి అని రైతులు నిర్వహించిన పాద యాత్రకు ఎన్నో అడ్డంకులు సృష్టించినా హైకోర్టు ఆదేశాలుతో పాదయాత్ర చేస్తున్న తరుణంలో కొన్ని కారణాలతో మధ్యలోనే ఆగిపోయిందని ఆ మొక్కు తీర్చుకొనేందుకు ఈ కార్యక్రమం చేపట్టాం అన్నారు. అమరావతినే రాజదానిగా కొనసాగిస్తూ అన్ని ప్రాంతాలను అభివృద్ధి చెయ్యాలనేది మా కోరిక అని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దేవుణ్ణి కోరుకున్నామన్నారు. అమరావతి ప్రాంతం రైతులు కు ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై కరపత్రాలు వేసి ప్రచారం కొనసాగిస్తామని వారు తెలిపారు. మాజీ ప్రభుత్వ విప్, టీడీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో స్వేచ్ఛ హక్కును వైసీపీ ప్రభుత్వం కాలరాస్తూ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. ప్రజా సమస్యల మీద పోరాడేందుకు వీలు లేకుండా చీకటి జీఓ నెంబర్ 1ను తీసుకువచ్చి, ర్యాలీలు, సభలు సమావేశాలు నిర్వహించకుండా పోలీస్ రాజ్యం రాష్ట్రంలో అమలుచేస్తున్నారన్నారు. మంచి చేసినవారు అయితే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఈ జీఓ విషయంలో కోర్టులు చేసిన వ్యాఖ్యలు వైసీపీ ప్రభుత్వ దుష్ట పాలనకు అద్దం పడుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ప్రజల్ని అణచివెయ్యాలంటే ఆ ప్రజలే ఈ ప్రభుత్వానికి సమాధి కడతారన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం మాజీ టీడీపీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీ దేవి, టీడీపీ నాయకులు గోండు రఘురాం, మాదా రపు వెంకటేష్, తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెలమలను బీసీడీ నుండి బీసీఏలోకి మార్చాలని వినతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నగరంలోని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు నివాసంలో ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు మన్మధరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా "వెలమ"లకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయనకు కోరారు. వెలమ సామాజిక భవనాలకు స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. "వెలమ"లను బీసీ.డీ నుండి బీసీ.ఏ లోకి మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చల్లా సింహాచలం, రాజేష్, వెంకట్రావు, రామారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్దానం' కార్మికుల పట్ల కరుణించండి

విశాలాంధ్ర-సోంపేట : అనేక దశాబ్దాలుగా జిల్లాలోని ఉద్దానంతో పాటు పలు నీటి పథకాల్లో కార్మికులుగా అరకొర వేతనాలతో బతుకులు సాగిస్తున్న తమ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కరుణించాలని కార్మికులు వేడుకుంటున్నారు. గత రెండేళ్లుగా వేతనాలు అందక కుటుంబాలను పోషించలేక కష్టాల్లో మునిగి నానా అవస్థలు పడుతున్న తమ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంవీడాలని కోరారు. వేతనాల కోసం సమ్మె చేపడుతూ శాంతియుత పోరాటం సాగిస్తున్న తమ పట్ల అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా జాలి చూపాలని వేడుకుంటున్నారు. గత నాలుగు రోజులుగా ఉద్దానం పథకం పంపుహౌస్‌ల వద్ద కార్మికులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం గోవిందపురం పంచాయతీ, ఏదూరు బొడ్డపాడు గ్రామానికి చెందిన ఈశ్వరరావు మాతృమూర్తి ఇటీవల మృతి చెందటంతో, కుటుంబాన్ని మండల వైకాపా నాయకులు ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండల ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు, మండల పిఎసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకులు (గోవిందరావు), మండల సచివాలయాల కన్వీనర్ల ఇంచార్జ్ మోడీ భాస్కర్ రెడ్డి, గోవిందాపురం పంచాయతీ సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి, రెయ్యి ప్రసాద్ రెడ్డి, పాలతలగాం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి నకిట్ల నరేష్, అబ్బారెడ్డి, మృతుల కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జలుమూరు : మండలం అక్కురాడ గ్రామానికి చెందిన ముంజేటి మోహనరావు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి శనివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు తల్లిదండ్రులు సత్యవతి అప్పారావును ఓదార్చి అన్నివిధాలుగా ఆదుకుంటానన్నారు. ఆయనతో పాటు నాయకులు బైరి భాస్కరరావు, పి.రామచంద్ర రావు, నక్క రమేష్ తదితరులు ఉన్నారు.

స్పీకర్ చొరవ తీసుకొని న్యాయం చెయ్యాలి



విశాలాంధ్ర-బూర్జ: మండలంలోని వైకుంతపురం పంచాయతీ పరిధిలోని అల్లెపల్లిగూడ గ్రామ సమీపంలోని కిలోమీటరు దూరంలో ఉన్న లక్ష్మిపురం కొండపై పేలుళ చేపట్టగా గత ఏడాది అల్లెపల్లి గూడ వాసులు పేలుళ్ల నిలిపివేయాలని స్పీకర్ తమ్మినేనికి విన్నవించగా తాత్కాలికంగా నిలిపివేశారు. ఇటీవల ఆకొండకు ఆనుకొని ఉన్న చింతల కొండపై మళ్ళీ పేలుళ్ల మొదలు పెట్టారని రాళ్ళ ఇంటిముందుకు వచ్చి పడుతున్నాయని,వీటి వలన ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామని గ్రామస్థులు చెబుతున్నారు.శుక్రవారం స్పీకర్ తమ్మినేని దృష్టికి తీసుకెళ్ళి వినతిపత్రం అందించామని అన్నారు.ఆయన చొరవ తీసుకుని న్యాయం చెయ్యాలని గూడ వాసులు కోరుతున్నారు.